# పాడుదమా స్వేచ్ఛా గీతం

పల్లవి : పాడుదమా స్వేచ్ఛా గీతం
ఎగరేయుదమా జాతి పతాకం ..పాడుదమా..
దిగంతాల నినదించి - విశ్వ
విఖ్యాతి నొందగా జాతి గౌరవం ..పాడుదమా..

చరణం: జలియన్ వాలాబాగ్ దురంతపు
నెత్తుటి ధారల గొత్తుకొని ..2..
ఉరికొయ్యల చెరసాలల గోడల
దారుణాలు తలకెత్తుకొని ..2..
పొగిలిన కాలం - అఅ అఅ .. ఆఆ
పోరాడిన కాలం - ఒఒ ఒఒ .. ఓఓ
మరి మరి ఒక పరి తలచుకొని
మృత వీరుల నెదనిడి కొలుచుకొని ..పాడుదమా..

చరణం: వందేమాతర మని నినదించిన
వీరుల శౌర్యము నలదికొని ..2..
స్వాతంత్ర్యం నా జన్మ హక్కని
గర్జించిన గళమందుకొని ..2..
పోరాట బలం - అఅ అఅ .. ఆఆ
స్వాతంత్ర్య ఫలం - ఒఒ ఒఒ .. ఓఓ
కల కాలం కాపాడుకొని
కడు గర్వంగా కొనియాడుకొని ..పాడుదమా..

( ఈ పాట సేకరించబడినది )

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com

చరణం: మన్నెం గుండెల మంటై రగిలిన
విప్లవ జ్యోతి స్ఫూర్తియని ..2..
గుండు కెదురుగా గుండెను నిలిపిన
తెలుగు సింగముల తెగువ గని ..2..
చీకటి గుండెల - అఅ అఅ .. ఆఆ
బాకై మెరిసిన - ఒఒ ఒఒ .. ఓఓ
గరిమెళ్ళను గురుతుంచుకొని
మన తెలుగు తేజమును నింపుకొని ..పాడుదమా..

చరణం: జన గణ మనముల జాగతి నింపి
జెండా గాథలు చెప్పుకొని ..2..
జయహే జయ జయహే జననీయని
జయగీతమ్ములు పాడుకొని ..2..
పావన చరితం - అఅ అఅ .. ఆఆ
పరిమళ భరితం - ఒఒ ఒఒ .. ఓఓ
అఖండ భారత ఖండమని
అది అక్షయ అమృత భాండమని ..పాడుదమా..

రచన
శ్రీ గంటేడ గౌరు నాయుడు గారు
జె.వి.వి.

( ఈ పాట సేకరించబడినది )

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com